క్లుప్తంగా

విజయ ఆస్పత్రి నూతన భవనం ప్రారంభం



హాస్పిటల్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక గాంధీరోడ్డులో విజయ కంటి వైద్యశాల, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ నూతన భవన సముదాయాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు ఎస్.విజయ, ఎస్.నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్లుగా ప్రొద్దుటూరు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు కంటి వైద్య సేవలను అందిస్తూ అందరి ఆదరాభిమానాలను పొందామన్నారు. మరింత మెరుగైన అత్యాధునిక వైద్యం అందించటకు అన్ని సౌకర్యాలతో అందరికీ అందుబాటులో ఉండేలా నూతన భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తమ ఆస్పత్రిలో ఈహెచ్ఎస్, పోలీసు ఆరోగ్య భద్రత, ఆరోగ్య శ్రీ, ఈఎస్ఐ సేవలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

రాజుపాళెం : మండలంలోని అర్కటవేముల గ్రామంలో అక్రమం మద్యం అమ్ముతున్నారనే సమాచారం రావడంతో 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకటరమణ గురువారం తెలిపారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

మహాభారతాన్ని ప్రతి ఒక్కరూ చదవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : మహాభారతాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని ఆధ్యాత్మిక ప్రసంగీకులు బ్రహ్మశ్రీ పాణ్యం దత్త శర్మ పేర్కొన్నారు. స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో మహాభారతంపై ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. మహాభారతం గొప్పతనాన్ని వివరించారు. ఈ మహాకావ్యాన్ని 14వ శతాబ్దంలో నన్నయ్య, తిక్కన, ఎర్రన తెలుగులోకి అనువదించారన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

వాడవాడలా జెండా పండుగ

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



ప్రొద్దుటూరు కల్చరల్ : సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు



ప్రొద్దుటూరు : కల్లూరు సచివాలయంలో..



ప్రొద్దుటూరు క్రైం : కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జడ్జి రమేష్ కుమార్



రాజుపాళెం : ఎంపీడీఓ కార్యాలయంలో..

ప్రొద్దుటూరు కల్చరల్ : వాడవాడలా జెండా పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛందసంస్థలు, వ్యాపార సంస్థల్లో జెండా ఎగురవేశారు. ఆనాటి మహనీయుల త్యాగఫలాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కొన్నిపాఠశాలల యాజమాన్యం విద్యార్థులతో దేశనాయకుల వేషధారణలు వేయించి పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గాంధీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను పూలమాల వేసి నివాళి అర్పించారు. అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో జెండా వందనం చేశారు. ఎన్నికల విధుల్లో సేవలందించిన మాజీ సైనికులకు పోలీసు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డి, ట్రెజరర్ సాంబశివారెడ్డి, అడ్వైజర్ యల్లయ్య, మెంబర్స్ దస్తగిరి, సుబ్బారెడ్డి, మోహన్, హుస్సేన్‌వల్లీ, శివారెడ్డి, వీర నారీమణులు పాల్గొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద జాతీయ జెండాను మాజీ సైనికులు రామకృష్ణారెడ్డి, ఓబన్న ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు.

■ హోమస్‌పేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు రవీంద్రుడు, టీచర్ సుబ్బయ్య, ఎస్ఎంసీ మెంబర్లు పాల్గొన్నారు. పుట్టపర్తి నారాయణాచార్యుల గ్రంథాలయంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు లైబ్రేరియన్ తిరుపతమ్మ బహుమతులు అందించారు. దశమందం విద్యాసేవా సదన్ ఆధ్వర్యంలో 1200 మందికి శివాలయం సర్కిల్‌లో జాతీయ జెండా స్టిక్కర్లను పంపిణీ చేశారు. రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, విశ్రాంత తెలుగు పండితుడు వెంకటేషు, రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ పాల్గొన్నారు. వైవీఎస్ మున్సిపల్ బాలికల హైస్కూల్‌లో ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రెసిడెంట్ భారతి, సెక్రటరీ ప్రీతి, ఉషారాణి, మణిశయన, అనురాధ, ప్రధానోపాధ్యాయుడు నాగార్జునరెడ్డి పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

■ శ్రీకృష్ణ గీతాశ్రమం వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ అర్కటవేముల హరినారాయణ, సిబ్బంది రామ్మోహన్, ముస్తఫా, శారద, భవాని, గౌరీశంకర్ పాల్గొన్నారు. గీతాంజలి హైస్కూల్‌లో కరస్పాండెంట్ శివరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి పాల్గొన్నారు. గురుజీ హైస్కూల్‌లో జనసేన నాయకుడు మాదాసు మురళీ, కరస్పాండెంట్ మార్తల విజయభాస్కర్‌రెడ్డి, ఐజీఎం ఫౌండర్ చరణ్, పవన్ పాల్గొన్నారు.

■ ఎంపీజే కార్యాలయంలో జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, హుస్సేన్‌బాషు, రఫీ, నజీర్ పాల్గొన్నారు. వికాస్ విహార్ మానసిక దివ్యాంగ పాఠశాలలో ఆళ్లపాటి నరసింహా, సంపూర్ణ పెళ్లి రోజు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అరుణ, మురళీల కుమార్తె ధన్విక పుట్టినరోజు సందర్భంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ సాధు గోపాల కృష్ణ, డాక్టర్ లక్ష్మీనరసయ్య, వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు పాల్గొన్నారు. స్థానిక రవీంద్ర హైస్కూల్‌లో వ్యవస్థాపకుడు పల్లేటి ప్రభాకర్ రెడ్డి, కరస్పాండెంట్ విష్ణు కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఎగురవేసి వందనం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, కౌన్సిలర్లు, విద్యార్థులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

■ కొర్రపాడు రోడ్డులోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్‌రెడ్డి, కోశాధికారి కోటా ఓబుళరెడ్డి, దస్తగిరి, గురుమోహన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నీల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

■ కల్లూరు గ్రామ పంచాయతీ సచివాలయంలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి, ఉపసర్పంచ్ నరేంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

■ ప్రొద్దుటూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకులో బ్యాంక్ ఇన్‌చార్జి చైర్మన్ ఎండీ గౌస్ (అక్రమ్), డైరెక్టర్లు, సీఈఓ, అధికారులు పాల్గొన్నారు.

■ ప్రొద్దుటూరు పట్టణం జయనగర్‌లో ఉన్న నారాయణ హైస్కూల్‌లో ఏజీఎం నజీర్, ప్రిన్సిపాల్ హుస్సేన్, డీన్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ షేక్ షాలు, అనీషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ మండలంలోని పెన్నానగర్‌లో ఉన్న సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు, సభ్యులు శ్రీను, బాషా, ఏఐవైఎఫ్ నాయకులు అనిమెల దస్తగిరి, సురేష్‌కుమార్, జహీర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పీటర్, ఎబనైజర్ టోని, తౌసిఫ్, మౌనిష్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో..

ప్రొద్దుటూరు క్రైం : స్థాని కోర్టు ప్రాంగణంలో రెండవ అదనపు జిల్లా జడ్జి రమేష్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సత్యకుమారి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి గుర్రప్ప, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

■ జిల్లా ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు, వైద్యులు గోపాల్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాణమ్మ, రామచంద్రయ్య, ఎం.ఓబులేసు, వైద్యులు, నర్సింగ్, పారామెడికల్, కార్యాలయ, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

■ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భక్తవత్సలం, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

■ నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, వీఎస్ ముక్తియార్, ఈవీ సుధాకర్‌రెడ్డి, ఆసం రఘురామిరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజుపాళెం మండలంలో..

రాజుపాళెం : రాజుపాళెంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటరమణ, రాజుపాళెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి డిప్యూటీ తహసీల్దార్ మనోహర్‌రెడ్డి పూలమాల వేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఎంపీడీఓ షాకీర్ ఆలీఖాన్, ఎంఈఓ-2 రామస్వామిరెడ్డి, ఏఎస్ఐలు రామకృష్ణారెడ్డి, సిద్దయ్య, ఇన్‌చార్జి ఆర్ఐ అశోక్, సర్వేయరు గురుశేఖర్ రెడ్డి, వీఆర్ఓలు పాల్గొన్నారు. మండల కాంప్లెక్స్ కార్యాలయంలో మహాత్మాగాంధీ విగ్రహానికి విగ్రహ నిర్మాణ దాత నంద్యాల నాగభూషణం పూలమాలలు వేశారు. ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



మంత్రి ఫరూక్ నుంచి బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు కల్చరల్ : మండలంలోని కల్లూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు గురువారం కడపలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఏపీ స్టేట్ బయో డైవర్సిటీ బోర్డు, గవర్నమెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి బయో డైవర్సిటీ పోటీల్లో కల్లూరు జెడ్పీహైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. షార్ట్‌ఫిలిమ్ పోటీలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి, డిబెట్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. విజేతలైన విద్యార్థులు ధనుష్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, గురుహేమంత్, విజయకుమార్, గురుమహేంద్ర మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమెంటోలు అందుకున్నారు. గైడ్ టీచర్ కేవీ విజయమోహన్‌రెడ్డి, నాగ ఓబుళరెడ్డి, విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు, ఉపవిద్యాశాఖాధికారి కృష్ణప్ప అభినందించారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

ప్రొద్దుటూరు : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, షేక్ జిలాన్, సత్యం, అనిల్‌కుమార్, సుబ్బారెడ్డి, పాతకోట వంశీధర్‌రెడ్డి, పల్లా రమాదేవి, గంజికుంట రమసుబ్బమ్మ, కొత్తపల్లె వార్డు మెంబర్ లక్ష్మీనారాయణరెడ్డి, బీసీ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్య్రం



బద్వేలు అర్బన్ : మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



పోరుమామిళ్ల : మాజీ సైనికుల జెండా వందనం



కలసపాడు : మండల పరిషత్ కార్యాలయంలో...



బి.కోడూరు : మేకవారిపల్లె వాటర్‌షెడ్ అమృత్‌సరోవర్ వద్ద..



అట్లూరు : తహసీల్దారు కార్యాలయ ఆవరణలో..

బద్వేలు అర్బన్ : ఎందరో మహనీయుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్య్రమని వక్తలు తెలిపారు. బద్వేలు పట్టణంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ వాకమళ్లరాజగోపాల్‌రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

■ కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ న్యాయవాదులతో కలిసి, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ చంద్రమోహన్ జాతీయ జెండాను ఎగురవేశారు.

పోరుమామిళ్ల : పోరుమామిళ్లలో మాజీ సైనికుల కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి. కోడూరు మండలాలకు చెందిన మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. జాతీయ జెండాను మేజర్ డాక్టర్ కార్తీక్ ఆవిష్కరించారు. కెప్టెన్‌లు రాముడు, నారాయణ, వెంకటయ్య, నావీ అధికారి తిరుపతయ్య పాల్గొన్నారు.

■ పోరుమామిళ్ల అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ నజీర్ అహమ్మద్, సిబ్బంది కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

■ వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-2024 సంవత్సర ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థి భరత్‌కు ఎస్టీయూ రాష్ట్ర కళావేదిక కోకన్వీనర్ ముత్తుముల రామక్రిష్ణారెడ్డి రూ.5116 నగదు బహుమతి అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి బాలఅంకిరెడ్డి, ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్లూరు : తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఇన్‌చార్జి తహసీల్దారు రవిశంఖర్ జాతీయ పతాకం ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, వెలుగు కార్యాలయం, కస్తూర్బా పాఠశాల, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఆవరణాలలో జెండా వందనం చేశారు.

కాశినాయన : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లేరు పోలమ్మ, జెడ్పీటీసీ డి.సత్యనారాయణరెడ్డి, ఈఓపీఆర్డీ ముజఫర్ రహీమ్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు బాలనరసింహులు, నరసాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కొండిశెట్టి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రశాంతి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుస్టేషన్‌లో ఏఎస్ఐ రమణ జాతీయ జెండాను ఎగురవేశారు.

కలసపాడు : తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మహబూబ్‌బాషా, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బోదనబోయిన నిర్మలదేవి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ చిరంజీవి జాతీయ జెండా ఎగురవేశారు. సెయింట్ ఆంటోనీస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పాఠశాల స్థలదాత పులిఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు కవిత, సలోమి, అంజని, పుష్పలలిత తదితరులు రూ.40 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, నారాయణయాదవ్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ శివలీల, ఏపీఓ శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బి.కోడూరు : స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఆలీఖాన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్‌రావు, జెడ్పీటీసీ ఎస్.దావీదు, ఎంపీపీ కోడూరు చెన్నమ్మ, సర్పంచ్ మునిరెడ్డి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ కె.సి.రాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు వినీత్‌కుమార్‌రాజు, ఉదయ్‌కిరణ్‌లు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పెద్దుళ్ళపల్లె, మేకవారిపల్లె వాటర్‌షెడ్ నిధులతో ఏర్పాటు చేసిన అమృత్ సరోవర్ వద్ద వాటర్‌షెడ్ చైర్మన్లు రాజశేఖర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీఓ వేణుగోపాల్‌రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేసి మొక్కలు నాటారు.

గోపవరం : రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు వై.ఉదయభారతి, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు చెన్నయ్య, రఘురాములు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

ఆదర్శ రైతులకు సన్మానం

గోపవరం : బద్వేలు ఏడీఏ కార్యాలయం వద్ద సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ, వ్యవసాయ సిబ్బంది, ఎరువుల దుకాణాల డీలర్లు ఆదర్శ రైతులను సన్మానించారు. పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి అధిక దిగుబడులు సాధించిన షేక్‌అబ్దుల్‌సత్తార్, గోగులరాధాక్రిష్ణయ్యలకు సన్మానం చేశారు.



ఆదర్శ రైతులను సన్మానిస్తున్న వ్యవసాయాధికారులు

జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలి



మైదుకూరు : బాలుర హైస్కూల్‌లోని వేడుకల్లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట : ఎంపీడీఓ కార్యాలయంలో..



దువ్వూరు : మండల పరిషత్ కార్యాలయంలో..



చాపాడు : మండల పరిషత్ కార్యాలయంలో..



బి.మఠం : పోలీస్‌స్టేషన్ ఆవరణలో..

మైదుకూరు : జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వక్తలు తెలిపారు. మైదుకూరు నియోజకవర్గంలో 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, కమిషనర్ జబ్బార్‌మియా పాల్గొన్నారు. పట్టణంలోని బాలుర పాఠశాలకు చెందిన జంప్‌రోప్ క్రీడలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. ఎంఈఓ పద్మలత, హెడ్మాస్టర్లు గోశెట్టి రామమోహన్, గంగాభవాని పాల్గొన్నారు. వనిపెంటలోని జ్యోతిరావుపూలే బీసీ బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేశారు.

■ స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏఓ లక్ష్మీప్రసన్న, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి న్యాయమూర్తి ఆర్.హారిక జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయంలో డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజసింహనరేంద్ర, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ థామస్, వైస్ ఎంపీపీ రాఘవరెడ్డి వేడుకలను నిర్వహించారు. సర్వాయిపల్లె రోడ్డులో అగాపే చర్చిలో నిస్సి ఫాస్టర్స్ అవెంజరస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాస్టర్లు పాల్గొన్నారు. వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్త, అధిపతి ఎం.బాలకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

ఖాజీపేట : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి, పోలీస్‌స్టేషన్‌తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జెండా వందనం చేశారు. ఖాజీపేట బస్టాండ్ కూడలిలో సాయితేజా, సాయికృపా, రైయిన్‌బో, విజేత పాఠశాలల విద్యార్థుల చేత స్వాతంత్య్ర దినోత్సవ ప్రదర్శనలు జరిగాయి.

దువ్వూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మధురవాణి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ వినోద్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు.

చాపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దారు యామిని, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ చిన్న పెద్దయ్య, మండల రీసోర్స్ కార్యాలయం వద్ద ఎంఈఓలు రవిశంకర్, వంశీకృష్ణ, గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అధికారి జె.శివశంకర్‌రెడ్డి, అన్ని గ్రామ సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలోని అన్నవరం జెడ్పీ హైస్కూల్‌లో గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్, చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులు సర్పంచ్‌లు పీరయ్య, మునీంద్ర, ఉప సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

బ్రహ్మంగారిమఠం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దామోదర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చంద్రశేఖర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంగమునిరెడ్డి త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. మండల స్థాయి అధికారులు వారి కార్యాలయాలలో వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ సచివాలయాలలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

కాశినాయన : మండలంలోని ఇటుగుల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫర్నీచర్ కోసం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఎస్టీయూ జిల్లా కార్యదర్శి బి.వెంకటరామయ్య రూ.10 వేలు వితరణగా అందించారు. 2024 పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన నందిని అనే విద్యార్థికి ఎస్టీయూ రాష్ట్ర సీపీఎస్ కమిటీ కన్వీనర్ ఇ.సుబ్రమణ్యం రూ.5 వేలు, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన హరిత, పవన్‌కుమార్‌లకు స్థానిక సర్పంచ్ నాగలక్ష్మి, ఉపాధ్యాయుడు రమణ రూ.2 వేలు, రూ.3 వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ నిర్మల, ఎస్టీయూ రాష్ట్ర అదనపు కార్యదర్శి రమణారెడ్డి, ఎస్టీయూ నాయకులు వాకాచంద్రశేఖర్, బాలరాజు, ఎం.రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినికి నగదు అందజేస్తున్న ఎంఈఓ, ఎస్టీయూ నాయకులు



ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన పురపాలక సంఘం పెట్రోలు బంకు

పెట్రోలు బంకు ప్రారంభోత్సవానికి గ్రహణం

- మంత్రితో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి
- చివరి క్షణంలో మంత్రి రావడం లేదంటూ వాయిదా
- శిలాఫలకం ఏర్పాటును అడ్డుకున్న టీడీపీ నేతలు

బద్వేలు అర్బన్ : వైఎస్సార్ జిల్లా బద్వేలు మున్సిపాలిటీకి ఆదాయాన్ని ఇచ్చే పెట్రోలు బంకు ప్రారంభోత్సవానికి పచ్చ గ్రహణం పట్టింది. గురువారం మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్‌తో ప్రారంభించేందుకు ఆహ్వానపత్రికలు పంపిణీ చేసి శిలాఫలకం సిద్ధం చేసుకుని ఉన్న నేపథ్యంలో చివరి నిమిషంలో మంత్రి హాజరు కావడం లేదంటూ ప్రారంభోత్సవం వాయిదా పడింది. ఇదే సమయంలో ప్రారంభోత్సవం సందర్భంగా తయారు చేయించిన శిలా ఫలకాన్ని ఏర్పాటు చేయకుండా టీడీపీ నేతలు అడ్డుకున్నారు. దీంతో బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన పోలీసులు, మున్సిపల్ సిబ్బంది, హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు వెనుదిరగాల్సి వచ్చింది.

మూడోసారి వాయిదా

రాష్ట్రంలో అధికారం మారింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరపున జరిగే ఏ చిన్న కార్యక్రమమైనా తమ ద్వారానే జరగాలని టీడీపీ నేతలు పట్టుబడుతున్నారు. ఈ కోవలోనే బద్వేలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోలు బంకును గురువారం మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మధ్యాహ్నం 4 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. అయితే చివరి క్షణంలో మంత్రి రావడం లేదంటూ ప్రారంభోత్సవం అర్ధాంతరంగా ఆగిపోయింది.

శిలాఫలకం ఏర్పాటును అడ్డుకున్న టీడీపీ నేతలు

బద్వేలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం పెట్రోలు బంకు ప్రారంభోత్సవంలో భాగంగా ప్రొటోకాల్ ప్రకారం మున్సిపల్ అధికారులు తయారు చేసిన శిలాఫలకాన్ని ఏర్పాటు చేయకుండా కొందరు టీడీపీ నేతలు అడ్డుకున్నారు. కనీస పరిజ్ఞానం లేని టీడీపీ నేతలు కొందరు మంత్రి పేరు మూడవ స్థానంలో ఉందని, టీడీపీ నియోజకవర్గ నేతల పేర్లు లేవనే కారణంతో ఈ కార్యక్రమానికి అడ్డు తగిలారు. వాస్తవానికి ప్రొటోకాల్ ప్రకారం ఉండాల్సిన ప్రతి పేరును శిలాఫలకంలో పొందుపరిచారు. ఎలాంటి ప్రొటోకాల్ లేని టీడీపీ నియోజకవర్గ నేతల పేర్లు లేవనే కారణంతో శిలాఫలకం ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నట్లు చర్చ నడుస్తోంది.

ఆవిరైపోతోంది : స్థానిక మైదుకూరు రోడ్డులోని పాత గుంతపల్లె పంచాయతీ కార్యాలయం స్థలంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోలు బంకులో సుమారు రెండు నెలల క్రితం హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ 5 వేల లీటర్ల పెట్రోలు, 10 వేల లీటర్ల డీజిల్ సిద్ధం చేశారు. గత నెల 7న పెట్రోలు బంకును ప్రారంభించేందుకు సంస్థ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేయగా చివరి నిమిషంలో ప్రారంభోత్సవం వాయిదా పడింది. మళ్లీ ఆగస్టు 15న జరగాల్సిన ప్రారంభోత్సవం కూడా మంత్రి రావడం లేదని వాయిదా పడింది. దీంతో రెండు నెలలుగా పెట్రోలు బంకులోని ట్యాంకర్లలో ఉన్న పెట్రోలు ఆవిరైపోతోంది.